# దఖాస్తులను తప్పులు లేకుండా నమోదు చేయాలి

**అస్టిస్టెంట్ కలెక్టర్ అమిత్ నారాయణ**



ఆన్‌లైన్ నమోదును పరిశీలిస్తున్న అస్టిస్టెంట్ కలెక్టర్

**ధారూర్, జనవరి 8 ప్రభా తవార్త :** ప్రజాపాలన దరఖాస్తుల వివరాలు తప్పులు లేకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అసిస్టెంట్ కలెక్టర్ అమిత్ నారాయణ అన్నారు. సోమవారం ఎంపిడివో కార్యాలయంలో ఆన్లైన్ నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రూపొందిం చిన ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో నమోదు చేయాలన్నారు. ఆన్‌లైన్ ప్రక్రియ ప్రభు త్వం నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలన్నారు. తహసీల్దార్ భువనేశ్వర్, ఎంపిడివో చెన్నారెడ్డి మం డల పంచాయతీ అధికారి షఫీ ఉల్లాఖాన్ ఏపీవో సురేష్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

# రైస్ మిల్లును పరిశీలించిన డిఎల్‌పిఒ సధ్యారాణి

**ఇబ్రహీంపట్నం, జనవరి 8, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేడు, కప్పకహడ్ గ్రామాల రైతులు గోదాము పేరుతో రైస్ మిల్లు నిర్మాణం చేస్తున్నరని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ ఫిర్యాదుపై డిఎల్‌పిఒ సధ్యరాణి స్పందించారు. సోమవారం ఆ రైస్‌మిల్లును పరిశీలించారు. రైస్‌మిల్లు ఏర్పాటులో దానినుండి వచ్చే కాలుష్యంతో పంటపోలాలు, ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురవుతారని దీని అనుమతులు రద్దు చేయాలని రైతుల కోరారు. పూర్తి నివేదిక జిల్లా కలెక్టర్‌కు అందజేస్తామని, కలెక్టర్ నుండి ఉత్తర్వులు వచ్చేవరకు పనులు నిలిపివేయాలని రైస్‌మిల్లు యజమానికి నోటీసులు అందజేశారు. కలెక్టర్ నుండి ఆదేశాలు వచ్చేవరకు పనులు జరగకుండ చూడాలని స్థానిక పంచాయితీ కార్యదర్శిని ఆదేశాంచారు.కార్యక్రమంలోయ సర్పంచ్ అశోక్ వర్ధన్ రెడ్డి, నాయకులు నిట్టు జగదీష్వర్, శ్రీకాంత్ రెడ్డి , బత్తుల నిరంజన్ రెడ్డి, వినోద్, జలందర్ గౌడ్, చంటి, ఎలిమినేడు, కప్పపహడ్ గ్రామాల రైతులు తదితరులున్నారు.



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్లు విజయేందర్‌రెడ్డి, అభిషేక్ ఆగస్త్య, డిఆర్‌ఓ హరిప్రియ,అధికారులు

## ప్రజా పాలన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు

### మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 8, ప్రభాతవార్త**

ప్రజా పాలన కార్యక్రమంలో అందిన ధరఖాస్తులను పూర్తి స్థాయిలో ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నామని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. సోమవారం నగరంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి జిల్లాల కలెక్టర్ల, ఫౌర సరఫరాల అధికారులతో ప్రజాపాలన ధరఖాస్తులు కంప్యూటరీకరణ, కస్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) వానాకాలం, యాసంగి, పై రాష్ట్ర ఫౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ప్రధాన కార్యదర్శి ఫౌరసరపరాలు కమిషనర్ డిఎస్ చౌహాన్‌లు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగ కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో ఈ నెల 6వ తేదీవరకు ధరఖాస్తులు స్వీకరించటం జరిగిందని, నాన్ జిహెచ్ఎంసి పరిధిలో 2,29,000ధరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ప్రతి రోజు 40వేల ధరఖాస్తులు ఆన్‌లైన్‌లో డేటా ఎంట్రీ అప్లోడ్ అవుతున్నట్లు తెలిపారు. ఆపరేటర్ల సమన్వయంతో ఆన్‌లైన్‌లో నమోదు చేయటం జరుగుతుందన్నారు. ఈ నెల 16వ తేదీలోగా నమోదు ప్రక్రియ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నామని అన్నారు. ఆన్‌లైన్‌లో నమోదు చేసే సమయంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం వార్డుల వారీగ ధరఖాస్తుల సంఖ్య, కులం, పుట్టిన తేదీ ఆదార్‌కార్డు, రేషన్ కార్డు, మొబైల్‌నెంబరు, కుటుంబసభ్యుల వివరాలు, చిరునామా ఇతరు వివరాలతో కూడిన ఫారంను ఎలాంటి తప్పులు లేకుండ ధరఖాస్తు ఫారంలో ఉన్న విధంగ ఎంట్రీ చేయటానికి ఆపరేటర్లకు అవగాహన కల్పించటం జరిగిందన్నారు. జిల్లాలోని రైస్‌మిల్లర్లకు నిర్దేశించిన సిఎంఆర్ లక్ష్యాలను పూర్తి చేసే విధంగ సంబంధిత అధికారులు, రైస్‌మిల్లర్ల సమన్వయంతో కృషి చేయటం జరుగుతుందన్నారు. ప్రజాపాలన విజయవంతంగ పూర్తి చేశారని సిఎం ప్రశంసించారని సిఎస్ పేర్కొంటూ కలెక్టర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు విజయేందర్‌రెడ్డి, అభిషేక్ ఆగస్త్య, డిఆర్‌ఓ హరిప్రియ, జడ్పీసిఇఓ దేవసహాయం, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన దరఖాస్తుల ఫారం ఆన్‌లైన్ డాటా ఎంట్రీ పరిశీలన

### మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య



దరఖాస్తులను ఆన్‌లైన్ డేటా ఎంట్రీ ప్రక్రియను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 8, ప్రభాతవార్త**

ప్రజా పాలన కార్యక్రమంలో అందిన ధరఖాస్తుల డేటా ఆన్‌లైన్ ఎంట్రీల ప్రక్రియలను మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య సందర్శించి పరిశీలించారు. సోమవారం మేడ్చల్ జిల్లా పరిధిలోని జవహర్‌నగర్, దమ్మాయిగూడ, ఘట్‌కేసర్ మున్సిపాల్టీలలో జరుగుతున్న కంప్యూటర్‌లలో ప్రజా పాలన ధరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను ఆయన సందర్శించి పరిశీలించారు. డిసెంబరు 28నుంచి జనవరి 6వ తేదీ వరకు స్వీకరించిన ధరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నందున ఆయన సందర్శించి పరిశీలించారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండ డేటా ఎంట్రీ సక్రమంగ నిర్వహించాలన్నారు. ఈ నెల 17వ తేదీలోపు ధరఖాస్తుల ఆన్‌లైన్‌లో నమోదు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ధరఖాస్తులను జాగ్రత్తగ భద్రపర్చాలని గల్లంతు కాకుండ చూడాలన్నారు. అనుమానాలు ఉంటే ధరఖాస్తుదారునికి ఫోన్ చేసి వివరాలు సేకరించాలన్నారు. ఫోన్‌నెంబరు, ఆదాకర్‌కార్డు, రేషన్‌కార్డు నెంబర్లు సరిగ్గా నమోదు చేయాలన్నారు. రోజుకు రెండు షిఫ్టులలో నమోదు ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు, వేగవంతంగ పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

**ఇబ్రహీంపట్నం, జనవరి 8, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. కారు మోటర్ సైకిల్ డీకొని ఇద్దరు యువకులు మృతి చెందారు.ఈ ఘటన ఇబ్రహీంపట్నం మండలం జెబి వెంచర్ ఎదురుగా జరిగింది.ఇబ్రహీంపట్నం ఎస్ఐ మారయ్య తెలిపిన వివరాల మేరకు.. నగరం నుండి పనులు ముగించుకొని సిద్దగోని శివ (31), ఎస్‌కె రహీం (45) యాచారం మండల పరిధిలోని వారి సోంత గ్రామం చింతపట్ల కు మోటర్ సైకిల్‌పై వెళ్తున్నారు. ఇబ్రహీంపట్నం జెబి వెంచర్ ఎదురుగ రాగానే అతివేగంతో ఎదురుగా వస్తున్న కారు మోటర్ సైకిల్‌ను డీ కొట్టింది. దీంతో సిద్దగోని శివ కుమార్ (31) అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్‌కె రహీంకు (45) తీవ్ర గాయాలు కావడంలో స్థానిక పోటీసులు నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో ఎస్‌కె రహీం కూడ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతులను పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. కారు నడుపుతున్న వ్యక్తిపై పోలీసులు కేసుమోదు చేసారు. కేసు దర్యాప్తులో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

# ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ

### జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్ అధికారులకు ఆదేశాలు





ప్రజావాణిలో ఫిర్యాదులను స్వీకరిస్తున్న వికారాబాద్, మేడ్చల్ జిల్లా కలెక్టర్లు నారాయణరెడ్డి,గౌతమ్

**వికారాబాద్,జనవరి 8, ప్రభాతవార్త:** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించే దిశగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుంచి 106 ఫిర్యాదులను అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ నారాయణ అమిత్, జెడ్పి సీఈఓ జానకి రెడ్డి, డీఆర్‌డీఓ కృష్ణన్ లతో కలిసి కలెక్టర్ స్వీకరించారు. ఇట్టి దరఖాస్తులను సంబంధిత అధికారులకు అందజేసి సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, పెండింగ్ లో ఉంచరాదని అన్నారు. అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను పారదర్శకంగా తప్పులు దొర్లకొండ వేగవంతంగా ఆన్‌లైన్ నమోదు పనులు పూర్తి చేయాలన్నారు. టీం లీడర్లు ప్రతి రోజూ రెండు షిఫ్టులలో పనిచేయాలని, ఉదయం సాయంత్రం పది మంది చొప్పున 20 మంది కంప్యూటర్ ఆపరేటర్లతో రోజుకు వెయ్యి దరఖాస్తులను వెబ్ సైట్ లో నమోదు చేయాలని అన్నారు. నమోదు చేసేటప్పుడు దరఖాస్తుదారని ఆధార్ కార్డు, రేషన్ కార్డు, మొబైల్ నెంబర్, ఎల్పిజి గ్యాస్, పట్టాదారు పాసు బుక్కు నంబరు, ఉపాధి హామీ కూలీల జాబ్ కార్డు నంబర్లు, తప్పులు దొరలకుండా సరిగా నమోదు చేయాలని సూచించారు. డాటా ఎంట్రీ చేసిన దరఖాస్తుల ు సురక్షితంగా భద్రపరచాలని, దరఖాస్తులలో ఏమైనా అనుమానాలు ఉంటే దరఖాస్తుదారునికి ఫోన్ చేసి నివృత్తి చేసుకున్న పిదప తప్పులు లేకుండా ఆన్ లైన్ నమోదు చేయాలన్నారు. ఇట్టి ఎనులలో ప్రత్యేక అధికారులు పూర్తి బాధ్యతతో టీం లీడర్ల సహకారంతో పారదర్శకంగా శనివారం వరకు పూర్తి చేయాలని సూచించారు. పనులలో నిర్లక్ష్యం వహిస్తే తీవ్ర చర్యలు తప్పవని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు. ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాల్సిన అవసరం ఉందని, సంక్రాంతి పండుగకు ముందు ఏర్పాట్లు అన్ని చేసుకొని పండగ తర్వాత ప్రత్యేక తరగతులు నిర్వహించి, జిల్లాలో ఈ సంవత్సరం మంచి ఫలితాలు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈనెల 11న నిర్వహించే జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో అధికారులందరూ తమ నివేదికలతో తప్పకుండా హాజరు కావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో..

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 8, ప్రభాతవార్త**

ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో జరిగే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా సంబంధిత అధికారులు అందరు ఖచ్చితంగ హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. సోమవారం ఉదయం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ హాల్‌లో ప్రజావాణి కార్యక్రమం జరిగింది. జిల్లా వ్యాప్తంగ ప్రజల నుంచి 193ధరఖాస్తులు అందినట్లు తెలిపారు. దీనిలో కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్‌ఓ హరిప్రియ,సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగ కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి ధరఖాస్తులను వెంటనే పరిశీలించి పరిష్కరించాలన్నారు. శాఖల వారీగ స్వీకరించిన ధరఖాస్తుల, ఫిర్యాదులపై సత్వరమే అధికారులు స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఆర్జీలను పెండింగ్‌లో పెట్టకుండ ఎప్పటికపుడు పరిశీలన జరుపుతూ సమస్యలను పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. సమస్యలను పరిష్కరించే దిశగ అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సమావేశ మందిరంలో..



ప్రజావాణిలో ఫిర్యాదులను స్వీకరిస్తున్న అధికారులు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్, జనవరి 8 ప్రభా తవార్త :** ప్రజావాణిలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్య తనిస్తూ వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సము దాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం భాగంగా తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, అదనపు కలెక్టర్ భూపాల్‌రెడ్డి, డిఆర్‌వో సంగీతలతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... జిల్లా అధికారులు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి ఖచ్చితంగా హాజరు కావాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారీగా స్వీకరించిన ఫిర్యా దులపై సత్వరమే స్పందించి సమస్యల పరిష్కారానికి ప్రాధా న్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరిం చాలని అధికారులకు ఆదేశించారు. ప్రజావాణికి మొత్తం 140 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికా రులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

# ఇందిరమ్మ రాజ్యం రేవంత్‌రెడ్డితోనే సాధ్యం

### రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్



మాట్లాడుతున్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

**ధారూర్, జనవరి 8, ప్రభాతవార్త** ఇందిరమ్మ రాజ్యం రేవంత్‌రెడ్డితోనే సాధ్యమని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని కొండాపూర్ కూర్దులో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఎంపిపి విజలక్ష్మి స్థానిక ప్రజాప్రతి ధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూరాల నుంచి తాగునీరు తీసుకొచ్చి పరిగి వికారాబాద్, నియోజకవర్గం తాగుసాగునీటి ఇబ్బందులు లేకుండా అవుతాయని అప్పట్లో ప్రణాళికలు సిద్ధం చేస్తే తెలంగాణ రాష్ట్రం వచ్చాక ప్రాజెక్టు నిలిపివేసి నీళ్లు రాకుండా చేశారని అన్నారు. జిల్లాలో చాలా గ్రామాలకు వెళ్లే అంతర్గత రోడ్డు గుంతలు ఏర్పడి ఇబ్బందిగా మారాయని వాటిని నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నెలరోజులవుతున్నా మహిళలు ఆర్‌టీసీ సేవలను ఏక్కువగా వినియోగిస్తున్నారని అన్నారు. గ్రామంలో రైతులు లో వోల్టేజ్ వల్ల ఇబ్బంది పడు తున్నారని సబ్‌స్టేషన్ కోసంనిధులు మంజూరు చేయాలని ఆయన దృష్టికి గ్రామ సర్పంచ్ నర్సింహరెడ్డి, ప్రభుత్వ సలహాదారు పెంటరెడ్డి తీసుకెళ్లారు. గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలేక ఇబ్బందులు అవుతున్నాయని అన్నారు. రోడ్డు సైతం బాగోలేకపోవడంతో నెల రోజుల్లో రోడ్డు అంగన్వాడీ భవనం నిర్మాణంకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి రాములు, ఎంపిటిసిల సంఘం అధ్యక్షుడు బసప్ప ఎంపిటిసి శ్రీనివాసరెడ్డి, తహసీద్దార్ భువనేశ్వర్, ఎంపీఓ షఫీ ఉల్లాఖాన్, ఎంపిడివో చెన్నారెడ్డి, ముజాఫర్ గ్రామస్తులు నాయకులు తదితరులు పాల్గొనా న్నరు.



గాలి పటాల విక్రయ దారులకు అవగాహన కల్పిస్తున్న రైల్వే సీఐ రాజేంద్రప్రసాద్

## గాలిపటం కోసం గాల్లో కలిసి పోవద్దు: రైల్వే సీఐ

**వికారాబాద్,జనవరి 08, ప్రభాతవార్త:** సంక్రాంతి సంబురాల్లో భాగంగా చిన్నారులకు, యువకులకు గాలిపటాలు ఎగరవేయడం సరదా ఉంటుందని, ఆ సరదా మాటున ప్రమాదాలు కూడా దాగి ఉంటాయని వికారాబాద్ రైల్వే సీఐ రాజేంద్రప్రసాద్ అన్నారు. సోమవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలో రైల్వే ట్రాక్ పరిసర ప్రాంతాల ప్రజలకు, యువకులకు, చిన్నారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైల్వే రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, వికారాబాద్ చుట్టూర రైల్వే పట్టాలు ఉంటాయని, ఆ పరిసర ప్రాంతాల్లో ఉండే చిన్నారులు, యువకులు, సంక్రాంతి సంబురాల్లో భాగంగా గాలిపటాలను ఎగురవేస్తారని, గాలి పటాలు ఎగురవేయడంలో జాగ్రత్తలు పాటించాలని ఆయన తెలిపారు. రైల్వే ట్రాక్ పరిసర ప్రాంతాల్లో 25000 వోల్ట్స్ ప్రవహించే విద్యుత్ వైర్లు ఉంటాయని, గాలిపటాలను ఎగుర వేయాలనే మోజులో చిన్నారులు, యువకులు విద్యుత్ వైర్లకు వేలాడుతున్న గాలి పటాలను తీసుకునే ప్రయత్నం చేయడం ఎంతో ప్రమాదకరమైనదని ఆయన తెలిపారు. ఆ విద్యుత్ వైర్లకు గాలిపటాలు తగిలినా, వైర్లల్లో గాలి పటాలు చిక్కుకున్న వాటిని తీసుకునే ప్రయత్నం చేస్తే విద్యుత్ షాక్‌కు గురయి మృతి చెందే అవకాశం ఉంటుందని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల తగు జాగ్రత్తలు పాటించాలని, రైల్వే హైటెన్షన్ విద్యుత్తు వైర్ల వైపు చిన్నారులను, యువకులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.ఏఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## ప్రజాపాలన దరఖాస్తుల వివరాలను వేగంగా కంప్యూటర్ సేకరణ చేయాలి

### జిల్లా కల్టెర్ కె.శశాంక్



కంప్యూటరీకరణ ప్రక్రియపై సిబ్బందికి తగు సూచన,సలహాలను చేస్తున్న కలెక్టర్ శశాంక్,తదితరులు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్,జనవరి 8 ప్రభాతవార్త :** ప్రజాపాలన దరఖాస్తుల వివరాలను వేగంగా కంప్యూటర్ సేకరణ చేయాలని జిల్లా కల్టెర్ కె.శశాంక్ సంబంధిత అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ఆరు గ్యారంటీల, కార్యక్రమం డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తుల వివరాలను అభ్యర్థులు వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న డాటాను ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఆన్‌లైన్ ప్రక్రియ ద్వారా స్పష్టమైన సమాచారాన్ని కంప్యూటరీకరణ చేయుటకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక సిబ్బందిని నియమించామని, వారి ద్వారా అట్టి డాటాను నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ మేరకు సోమవారం బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ కార్యాలయంలో చేపట్టిన కంప్యూటరీకరణ ప్రక్రియను తనిఖీ చేసి సిబ్బందికి తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కమీష నర్ శరథ్‌చంద్ర, మేనేజర్ వేణుగోపాల్‌రెడ్డి, సూపర్ వైజర్,ఆఫీసర్స్, వార్డు ఆఫీసర్స్ తదిదరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం చైర్‌పర్సన్‌పై అవిశ్వాం

- ఏకమైన బిఆర్ఎస్, బిజెపి కౌన్సిలర్లు
- జిల్లా అదనపు కలెక్టర్‌కు అవిశ్వాస తీర్మాణం అందజేత
- చైర్‌పర్సన్ రేసులో కొంద్రు శ్రీలతరాంబాబు..?

**ఇబ్రహీంపట్నం, జనవరి 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టడంతో స్థానిక మున్సిపాలిటీలో ప్రతి పక్ష బిఆర్ఎస్, బిజెపి పార్టీలు ఒక్కటై కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లపై అవిశ్వాస తీర్మాణాలు పెడుతున్నారు. ఇదే తరుణంలో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో కూడ బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు చెందిన కౌన్సిలర్లు ఒక్కటై అవిశ్వాస తీర్మాణాన్ని ప్రవేశ పెట్టారు. ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్‌పర్సన్ కప్పరి స్రవంతిపై అవిశ్వాస తీర్మాణం ప్రవేశ పెట్టాలని సోమవారం జిల్లా అధనపు కలెక్టర్ ప్రతిమా సింగ్‌కు బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు చెందిన 17మంది కౌన్సిలర్లు సంతకం చేసి తీర్మాణ కాపిని అందజేశారు. తీరుగుబాటు చేసిన కౌన్సిలర్లల్లో 15మంది బిఆర్ఎస్ పార్టీకి చెందిన వారు కాగా.. ఇద్దరు బిజెపి కౌన్సిలర్లు ఉన్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో మొత్తం 24మంది కౌన్సిలర్లు ఉండగా మున్సిపల్ ఎన్నికల్లో 16 మంది బిఆర్ఎస్, ఆరుగురు కాంగ్రెస్, ఇద్దరు బిజెపి కౌన్సిలర్లు ఉన్నారు. ఇందులో అసెంబ్లీ ఎన్నికల్లో నలుగరు బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చెరగా...ముగ్గరు కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఇదే తరుణంలో బిఆర్ఎస్ పార్టీలో గెలిచి మున్సిపల్ చైర్మెన్ స్థానాన్ని దక్కించుకున్న కప్పరి స్రవంతి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో బిఆర్ఎస్‌లో 15 మంది కౌన్సిలర్లు, ఏడుగురు కాంగ్రెస్, ఇద్దరు బిజెపి కౌన్సిలర్లు ఉన్నారు.

**గతంలో కూడ అవిశ్వాసం..**

ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్‌పర్సన్ కప్పరి స్రవంతిపై గతంలో కూడ అవిశ్వాస తీర్మాణాన్ని పెట్టారు. చైర్‌పర్సన్ అసెంబ్లీ ఎన్నికల ముందు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీలో ఉండగా అప్పుడు సోంత పార్టీ కౌన్సిలర్లు ఆమెపై అవినీతికి పాల్పడుతుందని ఆరోపణలు చేసారు. అవినీతికి పాల్పడుతుందని జిల్లా కలెక్టర్‌కు కూడ ఫిర్యాదు చేసారు. సోంత పార్టీ కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మాణం ప్రవేశ పెట్టారు. దీనిపై జిల్లా కలెక్టర్ స్పందించి ఆరోపణలపై విచారణ జరిపారు. మున్సిపాలిటీలోని రికార్డులన్ని సిజ్‌చేసి కాలెక్టర్ కార్యాలయానికి తరలించారు.

**ఇప్పటికి రికార్డులు కలెక్టర్ కార్యాలయంలోనే ఉన్నాట్లు సమాచారం.**

**చైర్మన్ రేసులో కొంద్రు శ్రీలతరాంబాబు..?**

ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్‌పర్సన్ కప్పరి స్రవంతిపై మెజిర్టీ కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మాణం సోమవారం జిల్లా అధనపు కలెక్టర్‌కు అందజేశారు.త్వరలో బలనిరూపణకు కలెక్టర్ ఆదేశాలు ఇస్తారు. దీంతో చైర్‌పర్సన్ కప్పరి స్రవంతికి మేజార్టీ కౌన్సిలర్లు లేకపోతె మరో వ్యక్తిని చైర్‌పర్సన్‌గా ఎన్నుకోవడానికి ఆవకాశం ఇస్తారు. ఈ తరుణంలో చైర్‌పర్సన్ కప్పరి స్రవంతికి మేజార్టీ లేకపోవడంతో చైర్మెన్ స్థానం ఎస్సి జనరల్ కావడంతో ప్రస్తుతం మహిళ చైర్‌పర్సన్‌గా ఉడటంతో మరోమహిళనే చైర్‌పర్సన్‌గా ఎన్నుకోనున్నారని సమాచారం. దీంతో 7వ వార్డు సితరాంపేట్‌కు చెందిన కొంద్రు శ్రీలతరాంబాబు చైర్‌పర్సన్ రేసులో ఉన్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు. అందకు ఆ కౌన్సిలర్ రకరకాల ప్రయాత్నాలు చేస్తున్నారని..అవిశ్వాసం పెట్టిన కౌన్సిలర్లును క్యాంపుకు తరలించడానికి అన్ని రకాలుగా సిద్దమవుతున్నాట్లు సమాచారం.



జిల్లా అధనపు కలెక్టర్‌కు ప్రస్తుత చైర్‌పర్సన్ కప్పరి స్రవంతిపై అవిశ్వాస తీర్మిణాన్ని అందజేస్తున్న కౌన్సిలర్లు



శామీర్‌పేటలోని ఇఎస్ఐ డిస్పెన్సరీ హాస్పిటల్‌ను తెరిపించిన మేడ్చల్ జిల్లా డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ రఘునాధస్వామి, పాల్గొన్న సిఐటియు మండల నాయకులు ఎం.కిష్టప్ప, తదితరులు

## ఇఎస్ఐ డిస్పెన్సరీని తెరిపించిన మేడ్చల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ

**శామీర్‌పేట, జనవరి 8, ప్రభాతవార్త**

శామీర్‌పేటలోని ఇఎస్ఐ డిస్పెన్సరీ హాస్పిటల్‌ను మేడ్చల్ జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రఘునాధస్వామి సందర్శించి సోమవారం యజమానితో తాళం తీయించి తెరిపించారు. అయితే ఆ హాస్పిటల్ ప్రైవేట్ భవనానికి గత 22నెలల నుంచి అద్దె చెల్లించకపోవటంతో యజమాని తాళం వేసిన సంగతి విధితమే. ఈ నెల 4వ తేదీన ఇఎస్ఐ హాస్పిటల్‌కు తాళం వేయటంతో గత ఐదు రోజుల నుంచి మూతపడి ఉంది. దీంతో సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో మండల సిఐటియు నాయకులు ఎం.కిష్టప్ప, మరి కొందరు వెళ్లి జిల్లా కలెక్టర్‌కు ఈఎస్ఐ హాస్పిటల్‌కు అద్దె చెల్లించి తెరిపించాలని వినతిపత్రం అందజేసి కోరారు. దీంతో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్‌ల సూచనల మేరకు మేడ్చల్ డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ రఘునాధస్వామి వెంటనే ప్రత్యేక చొరవ తీసుకుని సందర్శించి యజమానితో మాట్లాడి తాళం తీయించారు. అయితే పేషంట్స్‌కు, కార్మికులకు, కర్షకులకు ఇబ్బందిగ మారినందున ఆరోగ్యసేవలు అందుకోలేక పోతున్నారన్న విషయాన్ని మండల సిఐటియు నాయకులు ఎం.కిష్టప్ప ప్రజావాణిలో కలెక్టర్, అదనపు కలెక్టర్‌ల దృష్టికి తీసుకరావటం, పలు సార్లు కూడ ప్రజావాణిలో విన్నవించుకోవటం కూడ జరిగినట్లు, వెంటనే యజమానికి కూడ అద్దె చెల్లించటానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, కార్మిక రంగ రోగులకు ఆరోగ్యసేవలు అందుకునేలా చూడాలని ఎం.కిష్టప్ప కోరటం జరిగింది. దీంతో డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ రఘునాధస్వామి సందర్శించి ఇఎస్ఐ డిస్పెన్సరీ హాస్పిటల్ తాళం తీయించి అందుబాటులోకి తీసుకరావటంతో మండల సిఐటియు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్‌కు, అదనపు కలెక్టర్‌కు, డిఎంఅండ్‌హెచ్ఓకు వారు దన్యవాదాలు తెలిపారు. అయితే ఇటీవలనే ఇఎస్ఐ హాస్పిటల్ తెరిపించాలని 'సిఐటియు ఆధ్వర్యంలో కార్మికుల ఆందోళన' అనే శీర్షిక వార్తలో వెలువడిన సంగతి తెలిసిందే. అయితే ఎట్టకేలకు జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, డిఎంఅండ్‌హెచ్ఓల స్పందనతో తాళం తీసి హాస్పిటల్‌ను తెరిపించటం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. త

## అభివృద్ధి పనుల కోసం అందరికీ సహకరిస్తా... ఎమ్మెల్యే



పాతశాల తరగతి గదులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**కొందుర్గు, జనవరి 8, (ప్రభాతవార్త) :** గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనుల కోసం పార్టీలకు అతీరతంగా అందరికి సహకరిస్తానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని లాలాపేట గ్రామంలో ఎన్ఆర్సీ జీఎస్ నిధులు 20 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనమును ఆయన సర్పంచి గుడిపల్లి రాంరెడ్డి, మండల స్థాయి అధికారులతో కలిసి ప్రారంభింతచారు. అనంతరం అక్కడే సర్పంచి రాంరెడినడ అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ భవనాన్ని నాణ్యతతో నిర్మించినందుకు సర్పంచును అభినందించారు. ప్రజాసేవ చేసేందుకు ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. యూపీఎం ఛైర్‌పర్సన్‌గా సోనియగాంధీ ఉన్నప్పుడు ఎన్ఆర్సీజీఎస్ పథకాన్ని తెచ్చారని నేడు మారుమూల గ్రామాలలో పంచాయతీ భవనం నిర్మాణం అయ్యిందంటే ఆ ఘనత ఆమెకు దక్కుంతుందన్నారు. గ్రామాభివృద్దికి పార్టీలను పక్కకు పెట్టి అందరం కలిసి కట్టుగా పనిచేసుకోవాలని అప్పుడే గ్రామం ప్రశాం తంగా ఉంటుందన్నారు. తనకు ఎవ్వరు శత్రువులు కారని అభివృద్ధి సంక్షేమ పనుల కోసం తోడ్పాటు అందిస్తానన్నారు. గ్రామానికి ముఖ్యమైన సమస్య అయిన వాగుపై వంతెన నిర్మాణం చేపట్టేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అదరించి మెజార్టీ ఇచ్చినందుకు నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అందుకుగాను తన సొంత నిధులతో గ్రామస్తులందరికీ ఉపయోపగడే పనిగూర్చి అందరు కూర్చోని ఎంపిక చేసుకోవాలని కోరారు. అనంతరం ప్రాథమిక పాఠశాలకు ప్రధానోపాధ్యాయురాలు మౌనిక వినతి మేరకు పాఠశాలకు వెళ్లి శిథిలావస్థకు చేరిన తరగతి గదులను పరిశీలించి, మరమ్మత్తు కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమేష్‌కుమార్, ఎంపీడీఓ ఆంజనేయులు, ఎంపీఓ లాలయ్య, పంచాయతీ రాజ్ శాఖ డీప్యూటీ ఈఈ శ్రీనివాస్, ఏఈఈ దయాకర్‌రావు,, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి రమేష్‌గౌడ్‌లతో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత చైనా మాంజా విక్రేత అరెస్టు

**శంకర్‌పల్లి, జనవరి 08 ప్రభాతవార్త:** నిషేధిత చైనా మాంజాను విక్రయిస్తున్న వ్యక్తిని మోకిల పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇంద్రారెడ్డి నగర్‌లో ప్రభుత్వం నిషేధించిన చైనాలో తయారైన మాంజాను అమ్ముతున్న మోకిలకు చెందిన ధరమ్ కాంత్ జైస్వాల్‌ను అరెస్టు చేశారు. అతని నుంచి 16 మాంజా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మోకిలా పోలీసులు తెలిపారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత

**బొంరాస్‌పేట్, జనవరి8, ప్రభాతవార్త :** కొడంగల్ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జీ తిరుపతిరెడ్డి అధ్వర్యంలో బొంరాస్‌పేట్ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందించారు. జమ్లీబాయి 1లక్ష 35వేలు, నారాయణ 41వేల రెండువందల యాభై, బందెయ్య 97వేల ఐదువందలు, శంకర్‌నాయక్ 52వేల ఐదువందలరూపాయల చెక్కులను నాలుగురు లబ్దిదారులకు కొడంగల్‌లోని వారి నివాసంలో అందించారు. సిఎంఆర్‌ఎఫ్ ద్వార ప్రైవేట్ అసుపత్రులలో వైద్యం చేసుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తుందని నిరుపేదలకు ముఖ్యమంత్రి సహయనిధి కొడంతఅండ అన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, వివిధ గ్రామాల కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సాధారణ సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే హాజరు

**బషీరాబాద్ జనవరి8, ప్రభాతవార్త :** బషీరాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన సాధారణ సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి హాజరైయ్యారు. ఎంపిపి కరుణ అజయ్ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొని మాట్లాడారు...తమ గ్రామ సమస్యలను ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి వివరించారు. ఆయా గ్రామాల సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే అధికారులకు ఆదేశాలు జరిచేశారు. గ్రామాల సమస్యలపై దృష్టి సారించాలన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి పనుల బిల్లుల విషయంలో జాప్యం జరిగిందని ఆ బిల్లులు సకాలంలో వస్తే తమ కష్టాలు తీరుతాయని సర్పంచ్, ఎంపిటిసిలు కోరారు. స్వయంగా ఎమ్మెల్యే రావటం సంతోషంగత ప్రభుత్వంలో ఎన్నికైన ఏ ఒక్క ఎమ్మెల్యే కూడా నేటి వరకు మండలంలో జరిగిన సాదారణ సర్వసభ్య సమావేశానికి హాజరై మండల ఎంపిటిసి, సర్పంచ్‌ల సమస్యలు తెలుసుకున్న దాఖలాలు లేవన్నారు. సోమవారం బషీరాబాద్ మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సాధారణ సర్వసభ్య సమావేశానికి తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి హాజరై సర్పంచ్, ఎంపిటిసిల కష్టాలు తెలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## జెపీ దర్గాలో భక్తులకు అన్ని వసతులు ఏర్పాటు చేయాలి

**వక్ఫ్ బోర్డు అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**కొత్తూర్, జనవరి 8, ప్రభాతవార్త :** హజరత్ జహంగీర్ పీర్ దర్గా ఉర్సు ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వాక్ఫ్ బోర్డు అధికారులకు సూచించారు. కొత్తూర్ మండలంలోని జహంగీర్‌పీర్ దర్గాలో సోమవారం వక్ఫ్ బోర్డు అధికారులతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... జహంగీర్ పీర్ ఉత్స ఉత్సవాల సమయం దగ్గర పండిందని పారిశుద్ధ్య పనులతో మరు గుదొడ్లు, మంచినీటి సమస్యలు స్నానపు గదులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భక్తులకు వసతులు కల్పించాలని వాక్ఫ్ బోర్డు సిబ్బందికి సూచించారు. ఉర్సు ఉత్సవాలకు లక్షలాధి మంది తరలివచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. దీని కోసం మౌళిక సదుపాయాలతో పాటు ఎలాంటి అసౌకర్యం కల్పించకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. భక్తుల సంక్షేమం సంరక్షణ కోసం పోలీస్ శాఖ కూడా ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీస్ శాఖ వారికి తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్‌రెడ్డి, వాక్ఫ్‌బోర్డు కార్యనిర్వహణ అధికారి అబ్దుల్ సత్తార్, కొత్తూర్ ఇన్స్పెక్టర్ నరసింహారావు, సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## శభాష్ కౌన్సిలర్ అమ్మ కాలనీవాసుల దీవెన

**-నిరంతరం ప్రజాసేవకే కట్టుబడి ఉన్నాం**

**-మున్సిపల్ కౌన్సిలర్ వీరమోని హేమదేవేందర్‌ముదిరాజ్.**

**కొత్తూర్, జనవరి 8, ప్రభాతవార్త :** ప్రజల సేవకేతనం కట్టుబడి ఉన్ననని మరోసారి నిరూపించుకున్న మున్సిపల్ కౌన్సిలర్ వీరమోని హేమదేవేందర్‌ముదిరాజ్ కొత్తూర్ పురపాలికలోని పెంజర్ల రహదారిలో రోడ్డు నిర్మాణం పనులు జరుగుతున్నాయి. దీంతో కొనిఅనివార్య కారణాల వల్ల పనులు నిలిచిపోవడంతో దారి మధ్యలో వాటర్ పైపు పగిలిపోయి రోడ్డుపైనే వాటర్ చేయడంతో దారిన పోయే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయం తనకు తెలియడంతో తను వెంటనే స్పందించి రోడ్డు వేస్తున్న కాంట్రాక్టర్ వద్ద నుంచి కొంత కంకర మట్టి తన సొంత ఖర్చులతో జేసీబీతో మట్టిని వేసి రోడ్డును ఇబ్బంది లేకుండా చేశారు. దీంతో రోడ్డున పోయేవారు ప్రతి ఒక్కరు ఒక్కరు తనను ప్రశంసిస్తున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... మా కుటుంబం నిరంతరం ప్రజాసేవ కోసం నిరంతరం కృషి చేయడానికి సిద్ధంగా ఉన్నానన్నారు.

## సిపిఐ పార్టీ అనుబంధ సంఘాలను, పార్టీని విస్తరించాలి

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.రామస్వామి**



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.రామస్వామి

**చేవెళ్ల, జనవరి 8 ప్రభాతవార్త :** సిపిఐ పార్టీ అనుబంధ సంఘాలను, పార్టీని విస్తరించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జీ కె.రామస్వామి అన్నారు. సోమవారం చేవెళ్ల నియోజకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి 99 సంవత్సరాలు అవుతుందన్నారు. కమ్యూనిస్టు పార్టీ అజరాజరమైన పోరాటాలు నిర్వహించి నేడు దేశంలోనే పేదల తరపున కొట్లాడే పార్టీగా సిపిఐ గుర్తింపు పొందిందని కొనియాడారు. కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధి కావడం పట్ల పేద ప్రజలకు, కార్మిక వర్గానికి మేలు జరుగుతుందని తెలిపారు. కమ్యూనిస్టు పార్టీ బలహీన పడితే పేద వర్గాలకు నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. 2024 పార్టీ సభ్యత్వాన్ని నియోజకవర్గంలో బాగా పెంచాలని, పోరాటాలు చేసే పార్టీగా గుర్తింపు ఉన్నందున కమ్యూనిస్టు పార్టీ వైపు ప్రజలు ఆలోచన చేస్తున్నారని వివరించారు. గ్రామాలలో పార్టీ విస్తరణకు కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐకెఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.ప్రభులింగం, కౌన్సిల్ సభ్యులు సుధాకర్‌గౌడ్, చేవెళ్ల మండల పార్టీ కార్యదర్శి ఎం.సత్తిరెడ్డి, సహాయ కార్యదర్శి ఎండి. మక్బుల్, ఏఐటీయూసి జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, బికేఎంయూ జిల్లా అధ్యక్షుడు జె. అంజయ్య, పార్టీ కార్యదర్శి సుధీర్, మండల కార్యదర్శి జంగయ్య, బుక్కయ్య, ఏఐ మండల అధ్యక్షుడు శివ, మండల మహిళా సంఘం అధ్యక్షురాలు వడ్ల మంజుల, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బాకారం జాగిర్లో దారుణం

**గుర్తు తెలియని మహిళ మృత దేహం కాలుతుండగా గుర్తింపు**

**మొయినాబాద్, జనవరి 8 ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలంలోని బాకారం జాగిర్లో దారుణ సంఘటన చోటు చేసుకుంది. ఆ ప్రాంతంలో గుర్తు తెలియని మహిళ మృత దేహాన్ని స్థానికులు గుర్తించి మొయినాబాద్ పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన ప్రదేశంలో సగం కాలిన మొబైల్ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనకు సంబంధించి చేవెళ్ల ఏసిపి ప్రశాంత్‌రెడ్డి, మొయినాబాద్ సిఐ పవన్‌కుమార్‌రెడ్డి సోమవారం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బాకారం గ్రామ రెవెన్యూ పరిధిలోని డ్రీమ్ వ్యాలీ రిసార్ట్ పక్కన మంటలలో కాలుతున్న మహిళ మృత దేహం గురించి స్థానికులు సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకుని మృత దేహానికి ఉన్న మంటలను ఆర్పివేశారు. ఈ సంఘటన మధ్యాహ్నం 1 నుంచి 2 గంటల మధ్య జరగ్గా ఆ సమాచారాన్ని పోలీసులకు చేరవేశారు. మృతురాలి వయస్సు సుమారుగా 20 నుంచి 25 సంవత్సరాలు ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఎక్కడో చంపి ఇక్కడికి తీసుకు వచ్చి తగలబెట్టినట్లు తెలుస్తోంది. పూర్తిగా కాలిపోయిన మృతురాలి వివరాలు ఇంకా తెలియాల్సి ఉందని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా సంఘటన ప్రదేశానికి రాజేంద్రనగర్ అదనపు డిసిపి సాధన రేష్మి పెరుమాళ్, చేవెళ్ల ఏసిపి ప్రశాంత్‌రెడ్డి చేరుకుని క్లూస్ టీమ్‌తో వివరాలు ఆరా తీస్తున్నారు. త్వరలోనే ఈ కేసులో నిందితులను పట్టుకుంటామని తెలిపారు. సగం కాలిన మొబైల్ ఫోన్ ఆధారంగా మరిన్ని వివరాలు సేకరించే పనిలో పోలీసులు ఉన్నారు.



కేసు వివరాలు వెల్లడిస్తున్న ఏసిపి ప్రశాంత్‌రెడ్డి, సిఐ పవన్‌కుమార్‌రెడ్డి

# నేడే జిల్లా వైజ్ఞానిక ప్రదర్శన

**- ముఖ్యఅతిథిగా హాజరు కానున్న జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు**

**- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు**

**- రెండు రోజులపాటు జరగనున్న వైజ్ఞానిక ప్రదర్శన**

**ఇబ్రహీంపట్నం, జనవరి 8, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని గురుకుల విద్యాపీఠర్‌లో నేటి నుండి జిల్లా వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించనున్నారు. ఇందకు అధికారులు ఏర్పాట్లను పూర్తి చేసారు. సోమవారం ఈ ప్రదర్శనకు సంబంధించి జిల్లా డిఈఓ సుశీందర్ రావు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శాసనసభ వ్యవహారాలు, సమాచార సాంకేతిక శాఖ, రంగారెడ్డి జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు మఖ్యఅతిథిగా హజరై ఈ వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభిస్తారని తెలిపారు. అదేవిదంగా స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ అనితాహరినాథ్ రెడ్డి, జిల్లా ప్రతినిధులు హజరుకానున్నారు. ఈ ప్రదర్శనలో జాతీయ ఉపాధ్యాయ శిక్షణ, పరిశోధన సంస్థ ప్రకటించిన 'సమాజము కొరకు విజ్ఞానశాస్త్రము, సాంకేతికత' అంశంపై ఆరోగ్యము, పర్యావరణ కోసం మన జీవన విధానము, వ్యవసాయం, సమాచార రవాణా వ్యవస్థ, గణితీత్మక ఆలోచన లనే అంశాలతోపాటు ' ఆరోగ్యంపై సుస్థిరమైన జీవనానికి చిరుధాన్యాలు' అనే శాలపై జిల్లా స్థాయియి సెమినార్ కూడ విద్యార్థులకు నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాధికారి తెలిపారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనకు నాణ్యమై ప్రాజెక్టులు తీసుకరావాలని ఆయ సూచించారు. ప్రదర్శనలో పాల్గొనే విద్యార్థులకు, సందర్శకులకు ఎలువంటి అసౌకర్యాము కలగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సైన్ అధికారి శ్రీనివాస్, డిసిఈబి కార్యదర్శి రామచంద్రారెడ్డి, మండల విద్యాధికారి వెంకట్‌రెడ్డి, కృష్ణ, రాంరెడ్డి, గురుకులా పాఠశాల ప్రెన్సిపాల్ డి. శ్రీనివాస్ తదితరులున్నారు.

## బీఆర్ఎస్ మాటల ప్రభుత్వమే .!

**ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

**తాండూరు, జనవరి 8, ప్రభాతవార్త :** బీఆర్ఎస్ పార్టీ మాటల ప్రభుత్వ మేనని, పదేళ్ల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చకుండా మోసం చేసిందని ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి విమర్శించారు. గత పదేళ్లుగా అధికారంలో ఉండి ఎలాంటి అభివృద్ధి చేయని బీఆర్ఎస్ నేతలు.. అధికారం చేపట్టి నెలరోజులే గడుస్తున్న కాంగ్రెస్ పాలనపై విమర్శలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. తాండూరు నియోజకవర్గంలో గత బీఆర్ఎస్ హాయాంలో మంజూరైన అభివృద్ధి పనులు కేవలం జీఓలకే మరిమితమయ్యాయని అన్నారు. నిధులు లేకున్నా జీఓలు తీసుకువచ్చి ప్రజలను మోసం చేశారన్నారు. ప్రభుత్వం ఇచ్చిన జీఓలతో అభివృద్ధి పనులు ప్రారంబించిన కాంట్రాక్టర్‌లకు డబ్బులు ఇవ్వక పోవడంతో ప్రారంభించిన అభివృద్ధి పనులను పక్కన పెట్టి కాంట్రాక్టర్లు పారిపోయారని అన్నారు. దీంతో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు పెండింగ్‌లో నిలిచిపోయాయన్నారు. మోసాలకు పాల్పడిన బీఆర్ఎస్ పార్టీని ఎవరు నమ్మె పరిస్థితిలో లేరని అన్నారు. బురదజల్లే రాజకీయాలు మానుకోకుంటే గుణపాఠం తప్పదన్నారు. సోమవారం తాండూరులోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నెల రోజుల ప్రజాపాలనై విమర్శలు చేయడంపై మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ పదేళ్లుగా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేసిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట తప్పని పార్టీ అన్నారు. ప్రజలకు జవాబు దారీగా పనిచేసేది కాంగ్రెస్ పార్టీనే అని తెలిపారు. గత కాంగ్రెస్ హయాంలోనే నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, ఆసర ఫించన్లు, రైతులకు రుణ మాఫీ, రేషన్ కార్డులు. ఆరోగ్యశ్రీ పథకం, రైతులకు ఉచిత విద్యుత్ తదితర అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిందని గుర్తు చేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను పక్కాగా అమలు చేసేందకే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజా పాలన కార్యక్రమం చేపట్టారని తెలిపారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలో సుమారు 73,900దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. త్వరలో అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస్‌రావు, ప్రత్యేక అధికారి చక్రపాణి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య రాముడి అక్షింతల పంపిణీ



రాముడి అక్షింతలతో గొల్లగూడ గ్రామంలో ఊరేగింపు నిర్వహిస్తున్న భక్తులు

**చేవెళ్ల, జనవరి 8 ప్రభాతవార్త :** అయోధ్య రాముడి పూజిత అక్షింతలను చేవెళ్ల మండల పరిధిలోని గొల్లగూడ గ్రామంలో హింధూ ధర్మ ప్రచార కార్యకర్తలు గ్రామంలోని ప్రతి ఇంటికీ పంపిణీ చేశారు. అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలకు సోమవారం గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో పూజలు చేశారు. అనంతరం ఊరేగింపుగా వెళ్లి ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ నెల 22న అయోధ్యలో రాముడి విగ్రహ ప్రాణప్రతిష్ట సందర్భంగా తర్వాత ఇంట్లో దీపాలు వెలిగించి, అక్షింతలను దేవుని వద్ద ఉంచి, కుటుంబ సభ్యులపై చల్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దొంగిలించబడ్డ ఫోన్‌ను బాధితునికి అందజేత

**దోమ. జనవరి 8 ప్రభాతవార్త.** దొంగిలించబడ్డ పోన్‌ను బాదితునికి అందజేసిన సంఘటన మండల పరిదిలోనిబాస్పల్లి గ్రామానికి చెందిన వ్యక్తికి జరిగింది. దోమ ఎస్ఐ రవిగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం బాస్పల్లి గ్రామానికి చెందిన కుందెల రామక్రిష్ణ గత సంవత్సరం అక్టోబర్ 25 తేదిన తన స్వంత గ్రామమలో దుర్గామాతనిమజ్జన కార్యక్రమములో ఉన్నాడు. అదే సమయములో గుర్త తెలియని వ్యక్తులు మొబైల్ పోన్‌ను దొంగిలించారు. జరిగిన సంఘటనపై అదేరోజు దోమ పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలిసులుసిఈఐఆర్ యాప్ ద్వారా మొబైల్ పోన్‌కు సంబందించిన వివరాలను నమోదు చేసి బ్లాక్ చేశారు. ఈ మేరకుశనివారం నాడు మొబైల్ పోన్‌ను వాడుకుంటున్న వ్యక్తిని పోలిసులు గుర్తించారు. అతని వద్ద ఉన్న సెల్‌పోన్‌నంబరు ఆదారంగా అతని వివరాలు సేకరించి దొంగిలించబడ్డ పోన్‌ను పోలిసులు స్వాదీనం చేసుకున్నారు. వెంటనే పోన్ పోగొట్టుకున్న రామక్రిష్ణకు సమాచారం అందించి సోమవారం నాడు ఎస్ఐ రవిగౌడ్ పోన్‌నుఅందజేశారు. దొంగలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ సూచించారు.

## అమ్మ మా ఊరు వాడను చల్లగా చూడు



**పెద్దేముల్, జనవరి8, ప్రభాతవార్త :** అమ్మ మా ఊరు వాడను చల్లగా చూడాలంటూ మహిళాలు పెద్ద ఎత్తున బోనాలతో మైసమ్మ దేవతకు నైవేద్యం సమర్పించారు. సోమవారం మండల పరిధిలోని నాగులపల్లి గ్రామంలో గ్రామదేవత ఊరడమ్మ జాతర ఉత్సవాన్ని పురస్కరించుకోని గ్రామస్తుల ఆధ్వర్యంలో గ్రామంలో కొలువుదీరిన మైసమ్మ దేవతకు మహిళలు బోనాలతో ఊరేగింపు నిర్వహించి గుడి చుట్టూ ప్రదర్శనలు చేసి నైవేద్యం సమర్పించారు. మా ఊరు వాడ పిల్లపాపలను చల్లగా చూడాలంటూ ప్రత్యేక పూజలు చేసిమొక్కులు చెల్లించుకున్నారు. గ్రామప్రజలు, పాడిపంటలు బాగుండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, మహిళలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ లక్ష్మారెడ్డి

## యువతకు స్ఫూర్తి స్వామి వివేకానంద : సీఐ

**చేవెళ్ల, జనవరి 8 ప్రభాతవార్త :** యువతకు స్పూర్తి స్వామి వివేకానంద అని చేవెళ్ల సీఐ లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం చేవెళ్ల మండల కేంద్రంలోని స్థానిక వివేకానంద కళాశాలలో స్వామి వివేకానంద జయంతి వారోత్సవాలను ప్రారంభించారు. వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు క్రీడాపోటీలను నిర్వహించారు. ముందుగా చేవెళ్ల సీఐ లక్ష్మారెడ్డి కార్యక్రమానికి హాజరై జ్యోతి ప్రజ్వలనచేసి క్రీడాపోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి సీఐ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... దేశ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి చాటిన మహనీయుడు స్వామి వివేకానంద అని కొనియాడారు. యువత వివేకానందుడిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మహనీయుల అడుగుజాడల్లో నడిచి సమాజ అభ్యున్నతికి పాటుపడాలని తెలిపారు. విద్యార్థులు క్రీడలు ఆడటం వలన శారీక ధృఢత్వం పెంపొందుతుందన్నారు. గెలుపోటములను సమానంగా తీసుకోవాలన్నారు. క్రీడలతో స్నేహభావం పెరుగుతుందని వివరించారు. అదేవిధంగా విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్గివుండాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సి.జైపాల్‌రెడ్డి, డైరెక్టర్ ఇంద్రసేనారెడ్డి, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## సమగ్ర అభివృద్ధి సాధించడమే ప్రభుత్వ లక్ష్యం

**కొడంగల్, జనవరి 8ప్రభాతవార్త** కొడంగల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిలో భాగంగానే సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ జీఓనెం.14 ద్వారా కొడంగల్ ఏరియా అభివృద్ధి సంస్థ(కడా)ను ఏర్పాటు చేయడం జరిగిందని కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే కా ్యంపు కార్యాలయంలో కడా కారా ్యలయాన్ని అధికారికంగా ప్రారంబించడం జరిగిందని తెలిపారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతు కొడంగల్ నియోజకవర్గంలో ఉన్న మౌలిక వసతులు రోడ్లు, త్రాగునీరు, విద్య, వైద్య సదుపాయాలు తదితర రంగాలను అన్ని డిపార్ట్‌మెంట్ అధికారుల సమన్వయంతో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు ఎక్కడెక్కడ అయితే కొత్త పనుల ప్రారంభానికి సంభందించి ఆయా శాఖల అన్ని శాఖల అధికారులతో నివేదికలు తీసుకొని ఉన్నతాధికారులకు పంపించి ఆయా పనులను నిర్ధత కాల వ ్యవధిలో పూర్తి చేసేందుకు ఆయా శాఖల అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ



మున్నూరుకాపు సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న వెంకటేశ్వర్లు, కొమురయ్య, కృష్ణ

**ఘట్‌కేసర్, జనవరి 8, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్ దత్తాత్రేయనగర్‌కాలనీలో మున్నూరుకాపు సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఘట్‌కేసర్ మున్నూరుకాపు సంఘం నాయకులు సమావేశమై సంఘం అభివృద్ధిపై చర్చించారు. ఈసందర ్భంగా రూపొందించిన 2024 సంవత్సర కాలమానికను ఆవిష్కరింపజేశారు. తెలంగాణ రాష్ట్ర వాణిజ్య పన్నులశాఖ విశ్రాంత ఉప కమీషనర్ తూకుంట్ల వెంకటేశ్వర్లు పటేల్, పల్లవి ఫౌండేషన్ చైర్మన్ మల్కా కొమురయ్యపటేల్, పోలీస్ ఇన్‌స్పెక్టర్ యలగొండ కృష్ణపటేల్‌లు ముఖ్యఅతిథులుగా విచ్చేయగా వారి చేతుల మీదుగా క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఘట్‌కేసర్ మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు మన్నె నందుపటేల్, ఉపాధ్యక్షులు బొక్క రవికాంత్, కోవ రాంమోహన్, ప్రధానకార్యదర్శి దంతాల అనిల్‌కుమార్, కోశాధికారి కొటారి వేణుకుమార్, సంయుక్త కార్యదర్శులు బిట్ల మల్లేశ్, బచ్చనగోని అశోక్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు బిట్ల అనిల్‌కుమార్, ఎర్రబోతు రాజ్‌కుమార్, మొలకసీమ హరగోపాల్, సలహాదారులు బొర్ర సబాపతి, ఐనాల విష్ణు, చింతపండు ఆత్మారాం తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



సీఎంఆర్‌ఎఫ్ చెకు ్కను అందిస్తున్న కాంగ్రెస్ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి

**కొడంగల్, జనవరి 8ప్రభాతవార్త**

అత్యవసర సమయాల్లో వైద్య చికిత్స నిమిత్తం అవసరపడే ముఖ్యమం త్రి సహాయ నిధి చెక్కులను సీఎం సోదరుడు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి లబ్దిదారులకు అందజేశారు. సోమవారం స్థానిక సీఎం రేవంత్‌రెడ్డి స్వగృహంలో చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఆర్థిక స్తోమత లేవని పేదవారికి కార్పోరేట్ ఆసుపత్రుల్లో అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు ఎంతో ఉపయోగపడుతాయని అన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అనంతరం కొడంగల్ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన 15 మంది లబ్దిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు.

## పదవ తరగతి విద్యార్థులకు స్టడీమెటేరియల్ పంపిణీ

**ఇబ్రహీంపట్నం, జనవరి 8, ప్రభాతవార్త:** మంచాల మండల పరిధిలోని ఆరుట్ల మోడల్ పాఠశాలలో పదివ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా స్టడి మెటేరియల్‌ను జెడ్పిటిసి మర్రి నిత్యానిరంజన్ రెడ్డి ఎంఎన్ఆర్ యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో పంపిణీ చేసారు. ఈ సంతర్భంగా టిపిసిసి సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ..పదిలో విద్యార్థులు బాగా రాణించాలని పదికి పది జిపిఎ సాధించాలని సూచించారు. బాగా చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలకు మంచి పేరుతీసుకరావాలని చెప్పారు. ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా స్టడిమెటేరియల్‌ను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల ప్రెన్సిపాల్ చక్రవర్తి, ఆరుట్ల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రావుల బాష, బుగ్గ రాములు, ఎంఎన్ఆర్ యువసేన అధ్యక్షులు కమాలాకర్ రెడ్డి, మాధగోని జంగయ్య గౌడ్ తదితరులున్నారు.